## పెట్టుబడులకు
# ఏపీ గమ్యస్థానం

కొరియా కంపెనీలకు సీఎం ఆహ్వానం
ముగిసిన దక్షిణ కొరియా పర్యటన

7లో

# పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం

## కొరియా కంపెనీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

## ముగిసిన దక్షిణ కొరియా పర్యటన



సాక్షి, అమరావతి: భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానమని సీఎం చంద్రబాబు దక్షిణ కొరియా కంపెనీలకు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆ దేశ కంపెనీలను కోరారు. ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వోన్‌తో సమావేశమైన బాబు ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఇప్పటివరకు తాము తయారీరంగంలో కొరియా దాటి పూర్తిస్థాయిలో మరే దేశానికి వెళ్లలేదని ఏపీ చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు. స్టోరేజ్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు తమకు ఆసక్తి ఉందని పేర్కొన్నారు. దక్షిణ కొరియాలోని అతిపెద్ద లాజిస్టిక్ సంస్థ డారల్స్ డైరెక్టర్ బెన్నీ కాంగ్‌తో కూడా బాబు సమావేశమై ఏపీలో ఏర్పాటు చేస్తున్న లాజిస్టిక్ యూనివర్సిటీలో భాగస్వామి కావాలని కోరారు. అదేవిధంగా యంగ్ ఒన్ సంస్థ చైర్మన్ సన్గ్ కియాక్‌ను కలిసి టెక్స్‌టైల్స్, అపెరల్స్ రంగాల్లో తమ రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయని తెలిపారు. కాగా, బుధవారం కియా మోటార్స్, ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సంయుక్త వ్యాపార సదస్సులో బాబు పాల్గొన్నారు. దక్షిణ కొరియాలో భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయన్నారు. కొరియన్ పారిశ్రామికవేత్తలు ఏపీలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి పనులపై సీఈవో అనిల్ ఎండూరి ప్రజెంటేషన్ ఇచ్చారు. బుసాన్ పోర్టును, కృష్ణపట్నం పోర్టును అనుసంధానించేందుకు ఉన్న అవకాశాలను చర్చించారు. ముఖ్యమంత్రి బృందంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ రాజ్, ఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు ఉన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Thu, 07 December 2017
epaper.sakshi.com//c/24655196